ఫైల్ నెం.ఇ1/1240/2017

## ప్రియాంబుల్ :

**విషయం :** పురపాలక సంఘం, ఫీర్జాదిగూడ-మంచినీటి కొళాయిల నెలసరి చార్జీలు మరియు విరాళములు పెంచుట గాను పరిపాలన ఆమోదము పొందుట గురించి.

-0-

తెలంగాణ ప్రభుత్వం వారు తమ జి.ఓ.యం.యస్ నెం 103, తేది, 11.04.2016. ద్వారా ఫీర్జాదిగూడ, మెడిపల్లి మరియు పర్వతాపూర్ గ్రామ పంచాయతీలను కలుపుతు ఫీర్జాదిగూడ పురపాలక సంఘంగా ఏర్పాటు చేసినారు. ఆ గ్రామములలో మంచి నీటి సరఫరా చార్జీలు వివిధ రకాలుగా ఉన్నవి, ఫీర్జాదిగూడ పురపాలకసంఘం పరిధిలో ప్రస్తుతము మంచినీటి సరఫరా హెచ్ యం. డబ్ల్యు యస్ మరియు బోరు బావుల ద్వారా ఇ.యల్.ఎస్. ఆర్, జి.యల్. ఎల్. ఎస్. ఆర్ ట్యాంకులు నింపి పంపించేయటం జరుగుచున్నది. అందుకు గాను కరెంటు బిల్లులు మరియు ఇతర మేంటనెన్స్ ఖర్చులు మొత్తము రూ.100.00 లక్షలు ఒక సంవత్సరమునకు అగుచున్నవి, ప్రస్తుతము నీటి పన్ను మరియు కుళాయి కంట్రిభూషన్ ద్వారా వచ్చే ఆదాయము కన్నా నీటి సరఫరా పై వచ్చుచున్న ఖర్చు అధికముగా ఉన్నది.

కావున అట్టి ఖర్చులను తగ్గించుటకు గాను మంచినీటి వినియోగ చార్జీలను ఈ క్రింద తెలిపిన విధంగా విధించుటకు నిర్ణయించనైనది.

### ప్రతిపాదిత నెలసరి నీటి చార్జీలు

| క్రమ సంఖ్య | నీటి కోళాయి కనెక్షన్ వివరములు | ప్రస్తుతం అమలులో ఉన్న రేట్లు నెలకు | ప్రతిపాదిత రేట్లు నెలకు |
|---|---|---|---|
| 1 | నివాస గృహమునకు కోళాయి కనెక్షన్ (15 యం.యం దయా) | రూ.60/- (ఒక కుళాయికి) | ఒక నెలకు రూ.100/- (ఒక కుళాయికి) |
| 2 | నివాసేతర గృహమునకు కోళాయి కనెక్షన్ (15 యం.యం దయా) | రూ.250/- (ఒక కుళాయికి) | ఒక నెలకు రూ.500/- (ఒక కుళాయికి) |

### ప్రతిపాదిత నీటి కొళాయి కనెక్షన్ విరాళములు మరియు పన్నులు

| క్రమ సంఖ్య | నీటి కొళాయి కనెక్షన్ వివరములు | ప్రస్తుతం అమలులో ఉన్న రేట్లు నెలకు | ప్రతిపాదిత రేట్లు నెలకు |
|---|---|---|---|
| 1 | 15 యం.యం (1/2 ఇంచు) దయా నివాస గృహమునకు కుళాయి విరాళము (బిపిఎల్ ) నివాస గృహములు | రూ.200/- (ఒక కుళాయికి) | రూ.1/- (ఒక కుళాయికి) as per GO RTNo372, Dt 24.05.2016 |
| 2 | 15 యం.యం (1/2 ఇంచు) దయా నివాస గృహమునకు కుళాయి విరాళము (ఎపిఎల్ )నివాస గృహములు | రూ.4000/- నుండి రూ.5000/- (ఒక కుళాయికి) | రూ.6500/- (ఒక కుళాయికి) |
| 3 | 20 యం.యం (3/4 ఇంచు) దయా నివాస గృహమునకు కుళాయి విరాళము | - | 25000/- (ఒక కుళాయికి) |

కనుక ఫీర్జాదిగూడ పురపాలక సంఘం యందు పై తెలిపిన విధముగా నీటి కోళాయి కనెక్షన్ల కోరకు విరాళము మరియు నీటి పన్నులు అమలు పరుచుటకు ఆమోదము కోరకు తమరిముందు ఉంచనైనది.

ఇ1 | ఎఇ | యం. ఇ | కమీషనర్ | స్పెషల్ ఆఫీసర్

Scanned by CamScanner

తీర్మానము నెం: 229/2016-17, తేది: 29.03.2017

4 ఆమోదించబడినది

సం/-

(ప్రత్యేకాధికారి)

Scanned by CamScanner